**Hindustan**
**BIOSCIENCES LTD**

Date: 04-08-2025

To

BSELimited,
Listing Complaince
Phiroze JeeJeebhoy Towers,
Dalal Street, MUMBAI – 400 001.

Sir,

Sub: Intimation about publication of Un-audited results for quarter ended 30th June 2025
Ref: Our Scrip code 532041

*******

Dear Sir,

We hereby inform you that pursuant to Regulation 47 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, the Un-Audited financial results of the Company for the quarter ended June 30, 2025 were published by the company on 02-08-2025 in The Business Dairy (in English language) and 02-08-2025 in Praja Palana (in Telugu language) newspapers.

A copy of same is enclosed herewith.

This intimation shall also be available on the Company's website at www.hindustanbiosciences.in.

Kindly take the above information on record and acknowledge the receipt.

Thanking you,

Yours faithfully,
For **Hindustan Bio Sciences Limited**

VENKATA RAMA MOHAN RAJU JAMPANA
Digitally signed by VENKATA RAMA MOHAN RAJU JAMPANA Date: 2025.08.04 17:40:28 +05'30'

Hindustan Bio Sciences Limited Hyderabad

**J V R Mohan Raju**
**Managing Director**
**DIN: 00060800**

**HINDUSTAN BIOSCIENCES LTD.**
#31, Sagar Society, Road No. 2,
Banjara Hills, Hyderabad - 500 034, INDIA.

+91 40 23555161 / 23555181
pharma.hindustanbio@gmail.com
www.hindustan.bio
CIN : L26942TG1991PLC013564

# కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం



భీమవరం, ఆగస్టు 1 (ప్రజాపాలన ప్రతినిధి) :ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశీ పర్యటనల ద్వారా పెట్టుబడులు సాధించి రాష్ట్ర సంపదను పెంచుతున్నారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు, భీమవరం నియోజక వర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి, పశ్చిమగోదావరి జిల్లా తెదేపా అధ్యక్షుడు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు అన్నారు. శుక్రవారం స్థానిక 31వ వార్డు బలుసుమూడి, 4 వ వార్డు నరసయ్య అగ్రహారంలో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా సీతారామలక్ష్మి, రామరాజు మాట్లాడుతూ భీమవరం పట్టణంలో నూతన పెన్షన్లు 203, ప్రస్తుత పెన్షన్లు సుమారు పదివేల మందికి ప్రతి నెల1వ తేదీన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేస్తున్నామన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వరుసగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా రైతుల ఖాతాలలో మొదటి విడతగా 7వేల రూపాయల నగదు జమ చేయనున్నామని తెలిపారు. చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, కూటమి నాయకులు ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు, మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, పొత్తూరి బాపిరాజు, బి గణేష్ నాగరాజు, గంటా త్రిమూర్తులు, కోళ్ల నాగబాబు, పాలా శ్రీరామదాసు, చెల్లబోయిన సుబ్బారావు, బొక్క శ్రీనివాస్, యలమంచిలి శ్రీనివాస్, విన్నకోట వినాయక్, వల్లవరపు సుబ్రహ్మణ్యం, ఉప్పులూరి చంద్రశేఖర్, ఎండి షాభు, గంధం రాధా, దొంగ వెంకటేశ్వరరావు, చోడిశెట్టి నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వితంతువు పెన్షన్, అందిస్తున్న గంగుల వెంకట నరసమ్మ



కైకలూరు ప్రజాపాలన ప్రతినిధి: కైకలూరు మండలం తామరకొల్లు గ్రామంలో కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా వితంతు పెన్షన్లు అందిస్తున్న వైస్ ఎంపీపీ గంగుల వెంకట నరసమ్మ కార్యక్రమంలో వెంకట నరసమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను 4000, 6000, 15,000లకు పెంచి పేదలకు ఆర్థిక భరోసాను కూటమి ప్రభుత్వం కల్పించింది. అంతేగాక పింఛన్ దారుడు మరణిస్తే స్పౌజ్ ఫించను కింద మరుసటి నెలలో వితంతు పింఛన్ అందజేసి ఆడపడుచుల కన్నీళ్లు తుడిచి ధైర్యాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కానీ వైసీపీ అసమర్థ పాలనలో మాత్రం స్పౌజ్ కింద ఇవ్వకుండా వితంతు మహిళలు కన్నీళ్లు పెట్టుకునేలా చేశారు. అంతేకాదు ఒక నెల పింఛన్ తీసుకోకుంటే పింఛన్ల డబ్బులు ఎగ్గొట్టిన చరిత్ర జగన్ ది. అయితే కూటమి ప్రభుత్వం మాత్రం 3 నెలల పింఛన్ ఒకేసారి తీసుకునే అవకాశం కల్పించింది.ఏడాదికి 3 సీలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని, అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి పేదల కడుపు నింపుతున్నాము, తల్లికి వందనం కింద అర్హులైన ప్రతి బిడ్డకు రూ. 15,000 లు తల్లుల ఖాతాల్లో వేసాము, ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేదలను ఆదుకున్న మంచి ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమనీ తెలిపారు కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ డి చంద్రశేఖర్ కూటమి నాయకులు గంగుల పోతురాజు,ఎ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏక పేడ్ మా కా నామ్‌లిఅమ్మ పేరుతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటా

**భారత ప్రభుత్వం యువజన వ్యవహారములు మరియు క్రీడలు మంత్రిత్వ శాఖ మై భారత్ / నెహ్రూ యువకేంద్ర సంఘటన్ న్యూఢిల్లీ వారి ఆదేశాల మేరకు శ్రీకాకుళం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో**



శ్రీకాకుళం జిల్లా ప్రజాపాలన ప్రతినిధి ఇచ్చాపురం అగస్టు 1 "ఎక్ పెడ్ మా కా నామ్‌లి" అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలి "అనే కార్యక్రమం ఇచ్చాపురంలో డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పిలుపు మేరకు ప్రతీ ఒక్కరు అమ్మ పేరుతో మొక్కలు నాటాలి అని మొక్కలు నాటడం వలన ప్రకృతి బాగుంటుంది కాలుష్యాన్ని జయించిన వారమౌతాము అని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డి శ్రీనివాసరావు , అధ్యాపక బృందం మరియు విద్యార్థి, విద్యార్థులు నెహ్రూ యువ కేంద్ర వాలంటరీలు హంగర్ బెహరా తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన...




జగ్గయ్యపేట, ఆగస్టు 1 :ప్రజాపాలన ప్రతినిధి : నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాది చిరుమామిళ్ల శ్రీనివాసరావు పై అభ్యంతర, అమానుష సోషల్ మీడియా అపహాస్య చర్యలను నిరసిస్తూ... జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చే పెట్టారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణ అమలుకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, బద్దుల వెంకటరామయ్య, గోనెల వెంకటేశ్వర్లు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు,దాసరి నాగేశ్వరావు, జీ. లక్ష్మినారాయణ, శ్రీనివాస గౌడ్, దేశింగ్ రాజు, కె రత్నబాబు, ఎం.అంజనేయులు, అంకమ్మ రాజు,పూల నాగరాజు, ఎం మనోహర్,జగ్గజీవన్ రావు,అశోక్, నరేష్, భిక్షమయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు...

# తల్లి పాలు పుత్తడి - పోతపాలు ఇత్తడి



పర్చురు 1 ఆగస్టు 2025 ప్రజాపాలన ప్రతినిధి : ఉప్పుటూరు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం ఉప్పుటూరులోని అంగన్వాడీ కేంద్రం నందు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత తల్లి బిడ్డకు పాలు పట్టించడం ద్వారా ఇరువురకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మరియు ముర్రుపాలపై అపోహలు తదితర అంశాల గురించి సిడిపిఓ సుభద్ర ఉప్పుటూరు హెూమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ చెరుకూరు పిహెచ్సి వైద్యులు డాక్టర్ గౌతమ్ మరియు అంగన్వాడి సూపర్వైజర్ బి.సునంద గ్రామప్రజలకు వివరించారు అనంతరం తల్లి పాలు పుత్తడి - పోతపాలు ఇత్తడి అని అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరు పంచాయతీ సర్పంచ్ ఎర్రాకుల తిరుమలేశ్వర రావు అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు సిహెచ్వో శృతి మహిళా పోలీస్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కలలకు రోజా రంగుల రెక్కలు

## పీ4లో మేము సైతమంటూ ముందుకొచ్చిన రోజ్ సొసైటీ



ఎన్టీఆర్ జిల్లా, ఆగస్టు 01, 2025: ప్రజాపాలన ప్రతినిధి : మా మనసూ బంగారమేనని.. రాష్ట్ర ప్రభుత్వ పేదరిక నిర్మూలన మహాయజ్ఞమైన పీ4లో మేమూ భాగస్వాములమవుతామని.. తమ బాధ్యతగా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని, ఆ కుటుంబాలకు అండగా ఉంటామ ంటూ రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు ముందుకొ చ్చారు. శుక్రవారం సొసైటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ పీ4 విధానం విశిష్టతను వివరించారు. స్వర్ణాంధ్ర సాకారం దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన పీ4 విధానంతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు రానున్నాయని, 2029 నాటికి శూన్య పేదరికం లక్ష్యంగా ఈ విధానాన్ని అత్యంత పారదర్శకంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో పైనున్న పది శాతం మంది సమాజంలోని అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను అన్నివిధాలా పైకి తీసుకొచ్చేందుకు పీ4 విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమాజం అండతో ఎదిగిన వారు సామాజిక బాధ్యతగా తిరిగి సమాజానికి ఏదో ఒకటి చేయాలనే గొప్ప ఆలోచనతో బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా ముందుకొస్తున్నారన్నారు. జిల్లాలో 86,398 బంగారు కుటుంబాలను గుర్తించామని, ఇప్పటికే 4,279 మంది మార్గదర్శులుగా ముందు కొచ్చి 33,505 కుటుంబాలను దత్తత తీసుకు న్నారని వివరించారు. పలువురు పారిశ్రామి కవేత్తలతో పాటు రెడ్‌క్రాస్, రోటరీ, ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) తదితర సంస్థలూ ముందుకొచ్చాయన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది స్వచ్ఛందంగా ముందుకురావాల్సిన అవసరముందని.. ప్రభుత్వ పిలుపునకు స్పందించి పీ4లో భాగమయ్యేందుకు ముందుకొచ్చిన రోజ్ సొసైటీకి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సొసైటీ అడ్వైజరీ ఛైర్‌పర్సన్ డా. అడుసుమిల్లి సీతామహాలక్ష్మి, ప్రెసిడెంట్ సూరపనేని ఉషారాణి, సెక్రటరీ ఘంట సాల లక్ష్మి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎ.రత్నలక్ష్మి, కంచర్ల శుభ, అట్లూరి సుమబిందు పాల్గొన్నారు.

# హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్

ప్లాట్ నెం. 31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఇండియా, ఫోన్: 040-23555161, ఫ్యాక్స్: 040-40205171,
వెబ్‌సైట్: www.hindustanbiosciences.in, ఇ-మెయిల్: pharma.hindustanbio@gmail.com, CIN: L26942TG1991PLC013564

## 30 జూన్, 2025తో అంతమైన మూడు నెలల కాలానికి ఆడిట్ కాని ఫలితాల వివరణ పట్టిక

(రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | అంతమైన మూడు నెలలు 30.06.2025 (ఆడిట్ కానిది) | 31.03.2025 (ఆడిట్ చేసినది) | 30.06.2024 (ఆడిట్ కానిది) | అంతమైన సం॥ 31.03.2025 (ఆడిట్ చేసినది) |
|---|---|---|---|---|---|
| 1. | కార్యనిర్వర్తనముల నుంచి ఆదాయం | | | | |
| | ఎ) కార్యనిర్వనముల నుంచి రెవిన్యూ | 32.19 | 37.53 | 41.11 | 81.33 |
| | బి) ఇతర ఆదాయం | 1.31 | 1.26 | 1.43 | 0.00 |
| | మొత్తం రెవిన్యూ (1) | 33.50 | 38.79 | 42.54 | 81.33 |
| 2. | ఖర్చులు | | | | |
| | ఎ) వినియోగించిన మెటీరియల్ వ్యయం | - | - | - | - |
| | బి) స్టాక్ - ఇన్- రేటులో కొనుగోళ్ళు | 21.19 | 23.68 | 25.71 | 49.39 |
| | సి) పూర్తి అయిన సరుకుల ఇన్వెంటరీలు, స్టాక్ - ఇన్- రేటు మరియు జరుగుతున్న పనిలో మార్పులు | - | - | - | - |
| | డి) ఉద్యోగి ప్రయోజన ఖర్చులు | 4.40 | 3.31 | 3.01 | 12.58 |
| | ఇ) ఆర్థిక వ్యయాలు | 0.05 | 0.05 | 0.03 | 0.14 |
| | ఎఫ్) అమ్మకాల ఖర్చులు | 0.15 | 0.00 | 0.09 | 0.00 |
| | జి) తరుగుదల మరియు రుణ విమోచన ఖర్చులు | 0.00 | -0.07 | 0.03 | 0.02 |
| | హెచ్) ఇతర వ్యయాలు | 6.32 | 1.02 | 5.49 | 9.38 |
| | మొత్తం వ్యయాలు (2) | 32.11 | 28.00 | 34.36 | 71.51 |
| 3. | అసమాన్య మరియు అసాధారణ ఐటంలకు మరియు పన్నుకు ముందు లాభం / (నష్టం) మరియు పన్ను (1-2) | 1.40 | 10.79 | 8.18 | 9.82 |
| 4. | అసాధారణ ఐటంలు | - | - | - | - |
| 5. | పన్నుకు ముందు లాభం / (నష్టం) (3-4) | 1.40 | 10.79 | 8.18 | 9.82 |
| 6. | పన్ను ఖర్చులు | | | | |
| | ఎ) ప్రస్తుత పన్ను | - | - | - | - |
| | బి) గత పన్నులు | - | - | - | - |
| | సి) వాయిదా వేయబడిన పన్ను | 0.00 | 0.00 | 0.00 | (0.26) |
| 7. | కొనసాగుతున్న కార్యనిర్వర్తనముల నుంచి ఈ కాలానికి లాభం / (నష్టం) (5-6) | 1.40 | 10.79 | 8.18 | 10.08 |
| 8. | నిలిపివేయబడిన కార్యనిర్వర్తనముల లాభం /(నష్టం) | - | - | | - |
| 9. | నిలిపివేయబడిన కార్యనిర్వర్తనముల పన్ను వ్యయం | - | - | | - |
| 10. | పన్ను తరువాత నిలిపివేయబడిన కార్యనిర్వర్తనముల నుంచి లాభం / నష్టం (8-9) | - | - | | - |
| 11. | ఈ కాలానికి లాభం / (నష్టం) (7+10) | 1.40 | 10.79 | 8.18 | 10.08 |
| 12. | ఇతర సమగ్ర ఆదాయం | | | | |
| | ఎ) 1) లాభం లేదా నష్టానికి తిరిగి వర్గీకరించబడలేని ఐటంలు | - | - | - | - |
| | 2) లాభం లేదా నష్టానికి తిరిగి వర్గీకరించబడలేని ఐటంలకు సంబంధించిన ఆదాయ పన్ను | - | - | - | - |
| | బి) 1) లాభం లేదా నష్టానికి తిరిగి వర్గీకరించబడే ఐటంలు | - | - | - | - |
| | 2) లాభం లేదా నష్టానికి తిరిగి వర్గీకరించబడే ఐటంలకు సంబంధించిన ఆదాయ పన్ను | - | - | - | - |
| 13 | ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (11+12) (ఈ కాలానికి లాభం (నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం కలిగి ఉంది) | 1.40 | 10.79 | 8.18 | 10.08 |
| 14 | చెల్లించిన ఈక్విటీ మూలధనం (ఒక్కొక్కటి రూ. 2/- ముఖ విలువ) | 205.02 | 205.02 | 205.02 | 205.02 |
| 15 | గత గణక సంవత్సరం బ్యాలెన్స్ షీట్ ప్రకారం రివాల్యుయేషన్ రిజర్వులు మినహా రిజర్వులు | | | | (114.52) |
| 16 | కొనసాగుతున్న కార్యనిర్వర్తనల కోసం ప్రతి ఈక్విటీ వాటాకు ఆర్జనలు | | | | |
| | (ఎ) బేసిక్ | 0.01 | 0.11 | 0.08 | 0.10 |
| | (బి) డైల్యూటెడ్ | 0.01 | 0.11 | 0.08 | 0.10 |
| 17 | నిలిపివేయబడుతున్న కార్యనిర్వర్తనల కోసం ప్రతి ఈక్విటీ వాటాకు ఆర్జనలు | | | | |
| | (ఎ) బేసిక్ | - | - | - | - |
| | (బి) డైల్యూటెడ్ | - | - | - | - |
| 18. | ప్రతి ఈక్విటీ వాటాకు ఆర్జనలు (నిలిపివేయబడుతున్న మరియు కొనసాగుతున్న కార్యనిర్వర్తనల కోసం) | | | | |
| | (ఎ) బేసిక్ | 0.01 | 0.11 | 0.08 | 0.10 |
| | (బి) డైల్యూటెడ్ | 0.01 | 0.11 | 0.08 | 0.10 |

గమనిక:

1. 30 జూన్, 2025తో ముగిసిన మూడు నెలల కాలానికి పైన తెల్పిన స్టాండ్‌అలోన్ ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడి 31 జులై, 2025న జరిగినకంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశంలో వారిచే ఆమోదించబడినవి. చట్టబద్ధమైన ఆడిటర్లు మార్పు చేయని ఆడిట్ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.
2. ఈ స్టేట్‌మెంట్ సెబీ (ఎల్ఒడిఆర్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం ఉంది.
3. కంపెనీ తెలియజేయదగిన వ్యాపార సెగ్మెంట్‌లో అంటే ఫార్మాస్యూటికల్స్ ట్రేడింగ్‌లో నిర్వహిస్తున్నది. అందుచేత ఐఎన్‌డి ఎఎస్ 108 ప్రకారం సెగ్మెంటల్ రిపోర్టింగ్ వర్తించదు.
4. 30 జూన్, 2025తో ముగిసిన మూడు నెలల కాలానికి ఫలితాలు బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంటాయి.
5. గత కాలానికి అంకెలు ప్రస్తుత కాల సమర్పణకు అనుగుణంగా ఉండేందుకు అవసరమైన చోట తిరిగి కూర్చబడినవి / తిరిగి వర్గీకరించబడినవి.

హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ తరపున
సం/- జె.వి.ఆర్. మోహన్ రాజు
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00060800)

ప్రదేశం: హైదరాబాద్
తేది : 31-07-2025

